JAYABHERIDAILY.COM

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రభాత జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి I శుక్రవారం 16-10-2026
Medchal - Malkajgiri I Friday 16-10-2026

Follow: jayabherinews

సంపుటి : 03 I సంచిక : 136
పేజీలు : 8 I వెల : 5
Vol. 03 I Issue 136 I Pages : 8 I ₹: 5

విలేకర్లు కావలెను

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889
call me

jayabheripaper@gmail.com

జయభేరి దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
చదవండి • విశ్వసించండి • తెలుసుకోండి



## ఎస్ఐఆర్‌పై రాహుల్ పిటిషన్

- ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు
- ఎస్ఐఆర్ పిటిషన్‌పై ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు
- ఎస్ఐఆర్‌ను తాత్కాలికంగా నిలిపివేయాలని పిటిషన్‌లో విజ్ఞప్తి
- అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా ఆదేశాలు ఇవ్వాలని అభ్యర్థన
- నిరసన వేదికగా జంతర్ మంతర్ తొలగింపు పిటిషన్‌పైనా సుప్రీంకోర్టు నోటీసులు
- సీసీటీవీ దృశ్యాలను భద్రపరచాలని ధర్మాసనం ఆదేశం

3 లో



...మిగతాది 2 లో

### తెలంగాణ రాజకీయాల్లో హీట్!

# కరువు నుంచి కరెంటు దాకా..

- బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ అటాక్!
- కృష్ణా జలాలపై నిలదీత..
- యాదాద్రి ప్రాజెక్టుపై విచారణకు సిద్ధం
- దిగుమతి బొగ్గు ఒప్పందాలపై విచారణకు సిద్ధం
- సెక్రటేరియట్‌లో మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం

జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 15:

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనకు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రి నిర్వహించిన ఈ సమావేశం నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాల్లోనూ పలు అంశాలు చర్చనీయాంశంగా మారాయి. ఇదిలా ఉండగా, తెలంగాణలో కరువు పరిస్థితులకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలను కాంగ్రెస్ నేత తీవ్రంగా ఖండించారు. ఎల్‌నినో ప్రభావం ఒక్క తెలంగాణకే పరిమితం కాదని, దేశంలోని పలు రాష్ట్రాలతో పాటు ఇతర దేశాల్లోనూ వాతావరణ పరిస్థితుల ప్రభావం ఉందని పేర్కొన్నారు. ప్రకృతి పరిస్థితులను రాజకీయాలకు ఉపయోగించుకుంటూ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో కరువు పరిస్థితులకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలపై కాంగ్రెస్ నేత తీవ్రంగా స్పందించారు. ఎల్‌నినో ప్రభావం ఒక్క తెలంగాణకే పరిమితం కాదని, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, రాజస్థాన్ వంటి రాష్ట్రాలతో పాటు బ్రిటన్, జపాన్ తదితర దేశాల్లోనూ వాతావరణ పరిస్థితుల ప్రభావం కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రకృతి పరిస్థితులను కూడా రాజకీయాలకు ఉపయోగించుకుంటూ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అబద్ధపు ప్రచారాలతో ప్రజలను నమ్మించలేరని, ప్రజలకు వాస్తవాలు తెలుసునని అన్నారు.

**కృష్ణా జలాల కేటాయింపులపై ప్రశ్నలు**

తెలంగాణకు కృష్ణా జలాల విషయంలో గతంలో జరిగిన కేటాయింపులపై కాంగ్రెస్ నేత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 2015లో తెలంగాణకు 299 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 515 టీఎంసీల కేటాయింపుల విషయంలో ఎవరు అంగీకరించారని ప్రశ్నించారు. తెలంగాణ నీటి హక్కులకు నష్టం కలిగించే నిర్ణయాలు తీసుకున్నారని బీఆర్ఎస్ నాయకత్వంపై ఆరోపణలు చేశారు. చంద్రబాబు నాయుడు ముందు తలవంచి తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీశారని విమర్శించారు. పాలమూరు ప్రాంతానికి సాగునీరు అందించడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. పాలమూరురంగారెడ్డి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, ఎస్ఎల్‌బీసీ, డిండి, సీతారామసాగర్ వంటి ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.

## సింగరేణిపై రాజకీయ రగడ!

- సింగరేణి ప్రైవేటీకరణ ఉండదు!
- బీఆర్ఎస్ ఆరోపణలకు మంత్రి కౌంటర్!
- కేటీఆర్‌కు 12 ఏళ్ల తర్వాతే సింగరేణి గుర్తొచ్చిందా? : శ్రీధర్‌బాబు

జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 15:



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పై ప్రస్తుతం రగడ కొనసాగుతోంది. సింగరేణి ప్రైవేటీకరణ జరుగుతోందని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలపై తెలంగాణ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టంగా స్పందించారు. సింగరేణిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ఆలోచన ప్రభుత్వానికి లేదని, సంస్థను ప్రైవేటీకరించబోమని ఆయన తేల్చి చెప్పారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "12 ఏళ్ల తర్వాత కేటీఆర్‌కు సింగరేణి గుర్తుకొచ్చిందా?" అని ప్రశ్నిస్తూ, గత బీఆర్ఎస్ పాలనలో సంస్థకు భారీ బకాయిలు పేరుకుపోయాయని, కార్మికుల సంక్షేమానికి తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆరోపించారు. గత 10 ఏళ్లలో సింగరేణిని కేసీఆర్ కుటుంబం సొంత సంస్థలా వాడుకున్నారని కూడా విమర్శించారు. సింగరేణి ప్రతిష్ఠను దెబ్బతీసేలా మాట్లాడకూడదని హితవు చెప్పిన మంత్రి, ప్రస్తుత ప్రభుత్వం సంస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే సింగరేణిని కాపాడిందని గుర్తు చేశారు. టెండర్ల విధానంలో గత పద్ధతులనే అనుసరిస్తున్నామని, బొగ్గు మాయమైందన్న ఆరోపణలు కేవలం రాజకీయ విమర్శలేనని అన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నడపడానికి ఏటా సుమారు 14 మిలియన్ టన్నుల బొగ్గు అవసరమని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వివరించారు. గత ప్రభుత్వం కొత్త గనుల అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని చెప్పిన ఆయన, ప్రస్తుతం నైనీ కోల్ బ్లాక్ నుంచి బొగ్గు సరఫరా కొనసాగుతోందని తెలిపారు. తాడిచర్ల బ్లాక్‌ను గత ప్రభుత్వమే ప్రైవేటు సంస్థకు అప్పగించిందని, కాంట్రాక్టులు తమ అనుచరులకు కట్టబెట్టారని కూడా ఆరోపించారు. సింగరేణి కార్మికులకు దసరా బోనస్ అందిస్తున్నామని, కాంట్రాక్టు ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి హామీ ఇచ్చారు. సింగరేణి తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బొగ్గు సంస్థల్లో ఒకటి. దీని భవిష్యత్తు, కార్మికుల ఉపాధి రక్షణపై ప్రభుత్వం కట్టుబడి ఉందని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

## తప్పులు మీవి.. నింద అధికారులపైనా?

- విద్యుత్ సంక్షోభానికి మీరే కారణం
- చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు..
- అధికారులను సస్పెండ్ చేస్తామని బెదిరిస్తున్నారు
- రేవంత్‌పై హరీశ్‌రావు ఫైర్

జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 15:



2 లో

తెలంగాణలో విద్యుత్ సంక్షోభం, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రేవంత్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వ వైఫల్యాలకు అధికారులను బాధ్యులను చేస్తూ సీఎం, మంత్రులు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ రంగంపై ముందస్తు సమీక్షలు నిర్వహించకపోవడం, బొగ్గు నిల్వలను సిద్ధం చేసుకోకపోవడం వల్లే ప్రస్తుత పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. తప్పులు ప్రభుత్వమే చేసి, నిందలను అధికారులపై వేయడం పాలకులకు పరిపాటిగా మారిందని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఫైరయ్యారు. విద్యుత్ రంగంలో తగిన ముందస్తు చర్యలు తీసుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని హరీశ్ రావు ఆరోపించారు. బొగ్గు నిల్వలు కూడా అందుబాటులో ఉంచుకోకుండా విద్యుత్ సంక్షోభానికి కారణమయ్యారని విమర్శించారు. విద్యుత్ సరఫరా పరిస్థితిపై సమీక్షలు నిర్వహించకుండా వ్యవస్థను గాలికి వదిలేశారని, ఇప్పుడు కరెంట్ కోతలు ఎదురవుతున్న నేపథ్యంలో అధికారులపై చర్యలంటూ మాట్లాడటం సరికాదని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ బాధ్యతను గుర్తించకుండా అధికారులనే నిందితులుగా చూపే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎల్‌నినో ప్రభావంపై వాతావరణ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు తొమ్మిది నెలలుగా హెచ్చరిస్తున్నప్పటికీ ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోలేదని హరీశ్‌రావు విమర్శించారు. పరిస్థితి తీవ్రత పెరిగిన తర్వాత మేల్కొని అధికారులను సస్పెండ్ చేస్తామని బెదిరించడం వల్ల ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. సమస్యలు రాకముందే అప్రమత్తమై అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.

## మహిళా సత్తా చాటాలి

### ఉపాధి కేంద్రాలుగా గ్రామాలు



2 లో

- మహిళా శక్తికి వేదికగా సరస్ మేళా-2026
- ప్రతి ఇంటి నుంచి మహిళా పారిశ్రామికవేత్త రావాలి
- మహిళా సాధికారతే వికసిత్ భారత్‌కు పునాది
- గ్రామీణ మహిళల ఉత్పత్తులకు 'స్వయం ఏపీ' బ్రాండ్
- విజయవాడలో సరస్ మేళాను ప్రారంభించిన రాష్ట్రపతి, సీఎం

జయభేరి, విజయవాడ, అక్టోబరు 15:

గ్రామీణ మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చేందుకు స్వయం ఏపీ బ్రాండ్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా కాకుండా సంపద సృష్టికర్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఏడాది కాలంలో లక్ష మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదిగారని, మరో ఐదు లక్షల మందిని ఆ దిశగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. విజయవాడలో తొలిసారిగా నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళా2026ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దసరా శరన్నవరాత్రుల వేళ జాతీయ సరస్ మేళా నిర్వహించడం విజయవాడకు మరింత శోభ తెచ్చిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.



8 లో

## లాయర్‌గా కీర్తి సురేష్..